ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -307 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 21 ఫిబ్రవరి 2026


# సుంకాలు చట్టవిరుద్ధం



**టారిఫ్‌లు రద్దు**

**ట్రంప్‌నకు అమెరికా సుప్రీంకోర్టు గట్టి షాక్**

**6-3 మెజారిటీతో న్యాయస్థానం తీర్పు**

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై గణనీయ ప్రభావం**

ప్రపంచ దేశాలపై టారిఫ్‌లతో వాణిజ్య యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నకు గట్టి ఎదురుదెబ్బ తగలింది. ఆయనకు అమెరికా సుప్రీంకోర్టు షాకిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా విధించిన భారీ టారిఫ్‌లను న్యాయస్థానం శుక్రవారం రద్దు చేసింది. అత్యవసర పరిస్థితుల కోసం రూపొందించిన 1977 నాటి అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక శక్తుల చట్టం (ఐఈఈపీఏ) చట్టాన్ని ఉపయోగించి విధించిన ఈ టారిఫ్‌లను న్యాయస్థానం తప్పుబట్టింది.

మిగతా 2లో...



# ఏపీలో క్వాంటం ఎకోసిస్టం..!

**ఏఐ సమ్మిట్‌లో ఏపీ సీఎం చంద్రబాబు**

**భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు**

**కంప్యూటింగ్ పరకరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన**

**డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి**

**స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు**

**పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపి ప్రభుత్వం**

**న్యూఢిల్లీఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు మిగతా 2లో...




# చొక్కాలు విప్పి కాంగ్రెస్ నిరసన

## ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో ఉద్రిక్తత...

**భారత్ మండపంలో ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళన**

**నిరసనకారులను అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది**

**ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసుల వెల్లడి**




2లో.

# తిరుమల లడ్డూ కల్తీపై ఏకసభ్య కమిషన్...

**45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

**లడ్డూ ప్రసాదం కల్తీపై ఏపీ ప్రభుత్వం సీరియస్**

**విచారణకు రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్‌తో ఏకసభ్య కమిషన్**

**సిట్ నివేదిక తర్వాత మరిన్ని వివరాల కోసం లోతైన దర్యాప్తు**



2లో.

# టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్..



**ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం!**

**ఇకపై ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే టోల్ రుసుముల వసూలు**

**98 శాతానికి పైగా ఫాస్టాగ్ వినియోగంతో డిజిటల్ చెల్లింపుల వైపు మొగ్గు**

**ట్రాఫిక్ జామ్‌ల తగ్గింపు, సమయం ఆదా లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం**

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఇది అత్యంత కీలకమైన అప్‌డేట్. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో నగదు రూపంలో రుసుము చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు కానున్నాయి మిగతా 2లో...

# చర్చకు ఎందుకు వెనక్కి పోయారు

**నెయ్యిలో జంతువుల కొవ్వు కలసిందని దుష్ప్రచారం**

**మండలిలో చర్చకు ఎందుకు వెనక్కి పోయారు**

**చంద్రబాబు లాగా షాస్ వేసుకుని ఫోటోలు పట్టుకోలే**

**కూటమి నేతల తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స**



**అమరావతి,ఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** చంద్రబాబు దేవదేవుడి ప్రసాదంపై నిందారోపణలు చేశారని.. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారానికి దిగారని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఆయన శాసన మండలి మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. తన స్వలాభం కోసం తమ సంస్థలకు మిగతా 2లో...

# డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

**ఎపి పోలీస్ అధికారుల తీరుపై మండిపడ్డ సుప్రీం**

**నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ఆదేశం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో జరుగుతన్న జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సమగ్ర దర్యాప్తు చేస్తారా లేక..కేసును సిబిఐకి అప్పగించమంటారా అని నిలదీసింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఈకేసును విచారించింది. నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఆనాడు ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు మిగతా 2లో...

# కౌన్సిల్‌లో రగడ

## మండలిలలో దేవుడి ఫోటోల ప్రదర్శన

**వైకాపా తీరుపై అధికార కూటమి ఆగ్రహం**

**-ఛైర్మన్ పోడియం వద్ద వైసిపి సభ్యుల నిరసన**

**వరుస వాయిదాల తరవాత మండలి సోమవారానికి వాయిదా**

**అమరావతి, ఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** దేవుడి అంశం శాసనమండలిని కుదిపేసింది. శ్రీ వేంకటేశ్వరస్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు సభలో నిరసనకు దిగడం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఈ క్రమంలో సభ వాయిదా పడగా.. కాసేపటికి తిరిగి మొదలైంది. అయితే వైసీపీ క్షమాపణలు చెప్పాలని టీడీపీ డిమాండ్ చేయగా... తాము దేవుడిని అవమానించలేదంటూ 2లో...



# 300 బిలియన్ డాలర్లు..

**ఏఐలో భారీగా పెట్టుబడులు**

**ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పలు ఒప్పందాలు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు సందర్భంగా భారత్‌కు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. కృత్రిమ మేధలో 200 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక భారత్‌తో పాటు విదేశీ ప్రభుత్వాలు అంగీకరించినవి కూడా కలిపితే ఆ పెట్టుబడుల విలువ మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని తెలిపాయి. ఇవన్నీ ఐదు నుంచి మిగతా 2లో...

# హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం

**సాంకేతిక విప్లవంలో ఇదో అంకం**

**మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ**

**ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి**

**ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి**

**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో...

# ఏపీలో క్వాంటం ఎకోసిస్టం..!

(మొదటి పేజీ తరువాయి)
సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని




అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో క్వాంటమ్ - ఏఐ రంగాల్లో నైపుణ్యాభి వృద్ధి, మౌళిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ - ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ - క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ - క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. క్వాంటమ్, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటమ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ.ఏఐ - క్వాంటమ్ డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)
మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చుకోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)
కుమ్మక్కయ్యారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డిఫాల్ట్ బెయిల్ వచ్చేలోగా ఛార్జిషీట్ దాఖలు చేశారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అప్పట్లో తప్పుచేసిన పోలీసులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించింది. డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం నిలదీసింది. కేసు ట్రయల్ కోసం హైకోర్టు సీనియర్ న్యాయాధికారిని నియమించాలని ఆదేశించింది. రోజువారీ విచారణ జరిగిలా చూడాలని పేర్కొంది. మార్చి 31లోపు ప్రత్యేక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని హైకోర్టుకు సూచించింది. హైకోర్టు ఈ కేసులో జోక్యం చేసుకుని అడ్డంకులు సృష్టించవద్దని పేర్కొంది. నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి దర్యాప్తు చేయడం రాకపోతే సీబీఐకి కేసును అప్పగించాల్సి వస్తుందని సీజేఐ హెచ్చరించారు.

## చొక్కాలు విప్పి కాంగ్రెస్ నిరసన

**ఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఢిల్లీలోని భారత్ మండపంలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కలకలం సృష్టించారు. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' జరుగుతున్న సమయంలో, కొందరు కార్యకర్తలు హఠాత్తుగా చొక్కాలు విప్పి ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో సదస్సులో కొద్దిసేపు గందరగోళం నెలకొంది.నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలను ప్రస్తావిస్తూ కార్యకర్తలు నిరసనకు దిగారు. 'పీఎం ఈజ్ కాంప్రమైజ్డ్' అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ, సమ్మిట్ బోర్డు ముందు నిలబడి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి, ఆందోళనకారులను బలవంతంగా బయటకు పంపించి, అదుపులోకి తీసుకున్నారు. వారిని తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్న ఈ ఉన్నతస్థాయి సదస్సులో భద్రతను దాటుకుని కార్యకర్తలు ఎలా లోపలికి వచ్చారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ నిరసనకు సంబంధించిన వీడియోలను యూత్ కాంగ్రెస్ తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కంటే కార్పొరేట్ శక్తులకే ప్రాధాన్యత ఇస్తోందని యూత్ కాంగ్రెస్ ఒక ప్రకటనలో ఆరోపించింది.
ఈ ఘటన తర్వాత భారత్ మండపం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా, ఈ సదస్సును రాహుల్ గాంధీ గతంలోనే ఒక 'ప్రచార కార్యక్రమం'గా విమర్శించిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ వేదికపై ఇలాంటి నిరసనలు సరికాదని అధికార పార్టీ నేతలు విమర్శించగా, ఇది తమ నిరసన తెలిపే హక్కు అని విపక్ష నేతలు సమర్థించుకున్నారు

## తిరుమల లడ్డూ కల్తీపై ఏకసభ్య కమిషన్...

### విచారణకు రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్‌తో ఏకసభ్య కమిషన్

**ఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ కుంభకోణంపై లోతైన విచారణ జరిపేందుకు విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. విచారణను 45 రోజుల్లో పూర్తి చేసి, ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.
కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన అంశంలో అసలు నిజాలను నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. లడ్డూ కల్తీ వెనుక ఉన్న అసలు సూత్రధారులు, బాధ్యులను గుర్తించడమే లక్ష్యంగా ఈ కమిషన్ పనిచేయనుంది. ఈ వ్యవహారంపై గతంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఒక నివేదికను సమర్పించింది.అయితే, సిట్ నివేదికలోని కొన్ని అంశాలపై మరింత స్పష్టత అవసరమని, కుట్ర వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులను గుర్తించాల్సి ఉందని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే లోతైన దర్యాప్తు కోసం ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా భక్తుల్లో ఆందోళన రేకెత్తించిన ఈ ఘటనపై పారదర్శక విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నారు.

## కౌన్సిల్‌లో రగడ

(మొదటి పేజీ తరువాయి)
వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో మరోమారు వాయిదా పడింది. శుక్రవారం ఉదయం వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మాలను ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తిరస్కరించడంతో.. ఆ పార్టీ ఎమ్మెల్సీలు స్పీకర్ పోడియంను చుట్టుముట్టి నిరసన చేపట్టారు. వేంకటేశ్వర స్వామి ఫొటోలతో ఆందోళనకు దిగారు. వైసీపీ తీరును మంత్రి పయ్యావుల కేశవ్ తప్పుబట్టారు. వైసీపీ సభ్యుల ఆందోళనతో సభ వాయిదా పడింది. తిరిగి కొద్దిసేపటికి సభ మొదలైనా.. మరోమారు కూటమి సభ్యులు ఆందోళనకు దిగారు. ఛైర్మన్ పోడియం వద్దకు వెళ్లి.. దేవుడిని అవమానించిన వైసీపీ సభ్యులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవదేవుడిని వైసీపీ సభ్యులు అవమానించారంటూ కూటమి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. దేవుడిని తాము అవమానించలేదంటూ వైసీపీ ఎమ్మెల్సీలు పోడియం వద్దకు వచ్చారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే మండలి సమావేశాన్ని ఛైర్మన్ సోమవారానికి వాయిదా వేశారు.

## చర్చకు ఎందుకు వెనక్కిపోయారు

(మొదటి పేజీ తరువాయి)
నెయ్యి టెండర్లు ఇప్పించుకోవడం కోసం అసత్యాలు చెప్పారన్నారు.
సీబీఐ ఇచ్చిన రిపోర్టులో చాలా విషయాలు బయటికి వచ్చాయని.. హెరిటేజ్‌తో ఒప్పందం చేసుకున్న ఇందాపూర్ డెయిరీ నెయ్యిని సరఫరా చేసింది. 2015-19 మధ్య కల్తీ నెయ్యిని సరఫరా చేసినందుకు ఇందాపూర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఇందాపూర్‌ను బ్లాక్ లిస్ట్ నుంచి తప్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు ట్యాంకర్లను వెనక్కి పంపారు. అవే ట్యాంకర్లను దాచి మళ్లీ వినియోగించారు. గోవిందా కూటమి నేతలకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని కోరాం. సభలో చర్చించమని కోరామని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సభలో టీడీపీ మంత్రులు అవాకులు, చవాకులు మాట్లాడారు. టీడీపీ నేతలకు కావాల్సింది స్వామివారి ఔన్నత్యం పెంచడం కాదు. కూటమి నేతలకు కావాల్సింది రాజకీయం. మీకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా చర్చకు రండి. చెప్పులు, బూట్లు వేసుకుని మేం దేవుడి ఫోటోలను పట్టుకుని ఉన్నట్లు నిరూపించండి. కెమెరాలు ఉన్నాయిగా మీకు వీలైతే ఆధారాలు చూపించండి. టీడీపీ నేతల వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. సభలో మేం ప్రదర్శించిన పేపర్లను నేనే స్వయంగా కలెక్ట్ చేసి టేబుల్ మీద పెట్టా. చంద్రబాబు లాగా మేం వేంకటేశ్వరస్వామి ఫోటోలను బూట్లు వేసుకుని పట్టుకోలేదు. వాళ్లలాగా మాది నీచబుద్ధి కాదు. దేవుడిని అవమానించారని ఊగిపోయిన జనసేన, బీజేపీ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? చంద్రబాబు బూట్లు వేసుకుని దేవుడి ఫోటోను పట్టుకున్నది మీకు కనిపించడం లేదా?. మేం దేవుడి ఫోటోలను సభలో చెప్పులతో పట్టుకున్నట్లు నిరూపించండి. దేవుడి ఫోటోలను చించి, విసిరేశారని మాట్లాడుతున్నారు. మేం ఫోటోలను చించినట్లు రుజువు చేయండి. దేవుడిని రాజకీయాల్లోకి లాగింది చంద్రబాబు, పవన్, కూటమి నేతలు. దేనికి సభలో మంత్రులు ఊగిపోతున్నారని మండిపడ్డారు.

## 300 బిలియన్ డాలర్లు..

(మొదటి పేజీ తరువాయి)
ఏడేళ్ల వ్యవధిలో కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. వీటిలో 70 బిలియన్ డాలర్లు గతంలోనే నిశ్చయమైనవి కాగా, 90 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఇటీవల ప్రకటించారు. ఇవన్నీ కూడా ఏఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, కంప్యూటింగ్ సామర్థ్యం పెంపునకు సంబంధించినవే. రిలయన్స్ కంపెనీ ఒక్కటే వచ్చే ఏడేళ్లలో ఏఐ, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సుమారు 110 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ఈ ఏడాది ప్రారంభంలో తెలిపింది. ఇక అదానీ గ్రూప్ 2035 నాటికి 150 బిలియన్ డాలర్లను పునరుత్పాదక ఆధారిత ఏఐ డేటా సెంటర్లు, దానికి అనుబంధ విభాగాల్లో పెట్టుబడులు పెడుతుంది. ఇక మైక్రోసాఫ్ట్ 2030 నాటికి గ్లోబల్ సౌత్‌లో 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించుకోగా, దానిలో 17.5 బిలియన్ డాలర్లు భారత్‌కే కేటాయించింది

# టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్..

(మొదటి పేజీ తరువాయి)
. ఆ తర్వాత టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది.
ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 98 శాతానికి పైగా వాహనదారులు ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లిస్తున్నారు. ఈ విజయమే నగదు రహిత విధానం వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఫాస్టాగ్‌తో పాటు, దేశంలోని అన్ని టోల్ ప్లాజాల్లో యూపీఐ ద్వారా చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది ప్రయాణికులకు తక్షణ చెల్లింపునకు మరో మార్గాన్ని అందిస్తోంది.ప్రస్తుతం, వాహనం విండ్‌స్క్రీన్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ద్వారా టోల్ ప్లాజా వద్ద ఆగకుండానే రుసుము ఆటోమేటిక్‌గా ఖాతా నుంచి కట్ అవుతోంది. ఈ విధానం దేశంలోని అన్ని జాతీయ రహదారులతో పాటు, 100కి పైగా రాష్ట్ర రహదారుల టోల్ ప్లాజాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఫంక్షనల్ ఫాస్టాగ్ ఉండి కూడా నగదు చెల్లిస్తే రెట్టింపు రుసుము, యూపీఐ ద్వారా చెల్లిస్తే 1.25 రెట్లు రుసుము వసూలు చేస్తున్నారు.
తాజా ప్రతిపాదన అమలైతే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ, ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గుతాయి. ప్రయాణికులకు విలువైన సమయం ఆదా అవుతుంది. టోల్ ఆపరేటర్లకు నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, టోల్ వసూళ్లలో ఆడిట్ నియంత్రణ మరింత సులభతరం అవుతుంది. నగదుపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించి, టోలింగ్ వ్యవస్థను 100 శాతం డిజిటలైజ్ చేయడమే లక్ష్యమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తెలిపింది. ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడితే, 2026 ఏప్రిల్ నుంచి జాతీయ రహదారులపై ప్రయాణం పూర్తిగా క్యాష్‌లెస్ అనుభవంగా మారనుంది.

# సుంకాలు చట్టవిరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)
6-3 మెజారిటీతో ఈ తీర్పునిచ్చింది. దిగుమతి పన్నులు విధించడం అధ్యక్షుడి అధికార పరిధిని మించిందని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. ఇప్పటికే దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ సమర్థించింది. అధ్యక్షుడు అసాధారణ అధికారాన్ని వినియోగించాలంటే.. కాంగ్రెస్ స్పష్టమైన అనుమతి చూపాలని వివరించింది.
వాషింగ్టన్ : ట్రంప్ పాలనలో ఐఈఈపీఏ చట్టాన్ని ఆధారంగా చేసుకొని ప్రధాన వాణిజ్య భాగస్వాములపై భారీ టారిఫ్‌లను అమెరికా విధించింది. ఈ చట్టం సాధారణంగా ఆంక్షల కోసం ఉపయోగిస్తుండగా.. డోనాల్డ్ ట్రంప్ మాత్రం తొలిసారిగా దీనిని టారిఫ్‌ల కోసం వినియోగించారు. ఈ టారిఫ్‌ల కారణంగా ప్రభావితమైన వ్యాపారసంస్థలు, డెమోక్రటిక్ పార్టీ పాలిత 12 రాష్ట్రాలు కలిసి ఈ కేసును దాఖలు చేశాయి. అధ్యక్షుడు ట్రంప్ తన రెండో పదవీకాలంలో ప్రారంభించిన గ్లోబల్ ట్రేడ్‌వార్‌లో టారిఫ్‌లు ప్రధాన ఆయుధంగా మారాయి. భారత్ కూడా ఈ టారిఫ్‌ల బారిన పడింది. అమెరికా ఒత్తిడితో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాల్సిన పరిస్థితి భారత్‌కు ఏర్పడింది. ట్రంప్ విధించిన సుంకాలకు భయపడి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా డిమాండ్లు, ప్రతిపాదనలకు తలొగ్గిందని ఇప్పటికే భారత్‌లోని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే.

### ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎఫెక్ట్

అయితే అమెరికా సుప్రీంకోర్టు నిర్ణయం అమెరికా వాణిజ్య విధానాలపై మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా గణనీయమైన ప్రభావం పడే అవకాశాలున్నాయని వాణిజ్య నిపుణులు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ట్రంప్ టారిఫ్ చర్యలతో 175 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం వచ్చినట్టు ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ యంత్రాంగం ఆ మొత్తంలో పెద్ద భాగాన్ని తిరిగి చెల్లించాల్సి వచ్చే అవకాశం ఉంది. అమెరికా ట్రెజరీ డేటా ప్రకారం.. 2025 ఆర్థిక సంవత్సరంలో కస్టమ్స్ డ్యూటీల ద్వారా 195 బిలియన్ డాలర్ల రికార్డు వసూళ్లు నమోదయ్యాయి. ట్రంప్ తీసుకున్న చర్యలతో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలతో అమెరికాకు ఉన్న వాణిజ్య సంబంధాలు కూడా దెబ్బతిన్నాయి. టారిఫ్‌లను ఆయుధంగా వాడి.. పలు దేశాలపై ఆధిపత్యం చలాయించే చర్యలకు ట్రంప్ దిగారు. మరోపక్క ఆర్థిక మార్కెట్లు అస్థిరతకు గురయ్యాయి. కాగా ఈ తీర్పు ద్వారా అధ్యక్షుడి అధికారాల పరిమితులపై సుప్రీంకోర్టు స్పష్టతనిచ్చినట్టుగా న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### భారత్‌పై ప్రభావం

ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల ప్రభావానికి గురైన దేశాల్లో భారత్ కూడా ఒకటి. అమెరికా-భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం ఏడాదికి 190 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. భారత్.. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు, మెడికల్ పరికరాలు, మోటార్ సైకిళ్లపై అధిక సుంకాలు విధిస్తోందని విమర్శించారు. అలాగే ఉక్రెయిన్ యుద్ధ సమయంలో రష్యా చమురు కొనుగోళ్లను కూడా ఆయన ప్రస్తావిం చారు. దానిని ఆపేయాలంటూ పలుమార్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో భారత ఔషధ, టెక్స్‌టైల్, ఐటీ రంగాల ఎగుమతిదారులు ఆందోళనకు గురయ్యారు. అయితే సుప్రీంకోర్టు తీర్పుతో తాత్కాలిక ఉపశమనం లభించినప్పటికీ.. వాణిజ్య ఉద్రిక్తతలు పూర్తిగా తగ్గేలా కనిపించడం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

### 'ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తాం'

తాజా తీర్పు పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ స్పందించారు. సుంకాల కోసం ప్రత్యామ్నాయ చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామని సంకేతాలు ఇచ్చారు. అయితే ఐఈఈపీఏ ఇచ్చినంత విస్తృత స్వేచ్ఛ ఇతర చట్టాల్లో లేదని నిపుణులు చెప్తున్నారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో అధ్యక్ష అధికారాల పరిమితులపై స్పష్టత వచ్చినప్పటికీ.. అమెరికా-ప్రపంచ వాణిజ్య సంబంధాలు ఇంకా అనిశ్చితిలోనే ఉన్నాయని వివరిస్తున్నారు.

# విజయవాడలో 22న బిసివై సభను జయప్రదం చేయాలి

**పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంది వరుణ్ కుమార్ యాదవ్ పిలుపు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 20)**
విజయవాడలో ఈ నెల 22న నిర్వహించనున్న బిసివై పార్టీ సభను భారీగా విజయవంతం చేయాలని బిసివై రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కంది వరుణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం నగరంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద గాంధీ విగ్రహం సమీపంలో బిసివై పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా కంది వరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, దేశంలో గత 78 ఏళ్లుగా రాజకీయ నాయకులు ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ పరిస్థితుల్లోనే బోడె రామచంద్ర యాదవ్ బిసివై పార్టీని స్థాపించారని తెలిపారు. బీసీ సామాజిక వర్గంతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు న్యాయం చేయడమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.కావున ఈ నెల 22న విజయవాడలో జరిగే సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శేషఫణి, దరూర్ నరేష్, విజయ్ కుమార్, నాగేశ్వరరావు యాదవ్, శివకృష్ణ, బుడగజంగం మనోహర్, ఎన్‌కే జయన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ సాయి డిగ్రీ కాలేజీలో రక్తదాన శిబిరం.

**- సీఐ సి చంద్రశేఖర్.**




**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 20 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ లో రక్షణ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగినది,ఈ సందర్భంగా ముఖ్య అతిథిగ పాల్గొన్న సీఐ సి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు మంచి మార్గంలో ఉండాలని ఆకాంక్షించారు.ప్రధానాచార్యులు మాట్లాడుతూ కళాశాల తరపున ఇలాంటి రక్తదాన శిబిరాలను తరచుగా నిర్వహించి సమాజానికి సేవ చేయాలని తెలుపుతూ దాదాపు 80 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశరు. అలాగే కళాశాల ప్రధానాచార్యులు ముత్యాల పెంచలయ్య కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆదపాల శివకుమార్ మరియు వసంత కుమార్ పాల్గొన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## కటిక అమీనా బీ మహిళ కనబడుటలేదు



**ఓర్వకల్ ప్రతినిధి, ఫిబ్రవరి, 20,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కటిక అబ్దుల్ మాలిక్, వయస్సు 32 సం. లు , తండ్రి కటిక హాసన్ ఇచ్చిన పిర్యాదు మేరకు పై ఫోటో లోని ఆమె పేరు కటిక అమీనా బీ, వయస్సు 44 సం.లు, భర్త పేరు కటిక మహబూబ్ భాషా, తనకు చిన్నమ్మ అవుతుంది అనియు, తన భర్త మహబూబ్ భాష ఇప్పటికీ 5 సం. లు క్రితం ఆనారోగ్యం తో చనిపోయినాడని, కొడుకు కటిక బాడేసా వలీకి కరెంట్ షాక్ తగలడం వలన సరిగా మాట్లాడ లేదని భర్త చనిపోవడం మరియు కొడుకు పరిస్థితి బాగాలేక పోవడం వలన కటిక అమీనా బీ కి మానసిక ఒత్తిడికి గురి అయి ఆనారోగ్యం తో బాధపడుతూ ఉండేదని డాక్టర్ దగ్గర చూపించినా ఆమె ఆరోగ్యం కుదుటపడలేదని తేదీ 15.2.2026 వ తేదీ ఇంట్లో ఎవరూ లేరు అని సమయం లో సుమారు 2.00 గంటల కాలమపుడు కర్నూలు కు వెళ్ళు ఆటో లో ఎక్కి వెళ్ళినది అప్పటి నుండి ఇంత వరకు ఆమె ఆచూకీ తెలియలేదు అని ఇచ్చిన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు
ఓర్వకల్ ఎస్సై

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ నేత కుటుంబానికి రూ.2.95 కోట్లు పరిహారం

**లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్‌కు కర్నూలు కోర్టు ఆదేశం - డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని నిర్ధారణ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 20)**
కర్నూలు జిల్లాలో సంచలనంగా మారిన రోడ్డు ప్రమాద కేసులో టీడీపీ సీనియర్ నేత ఎదురూరు రాజవర్ధన్ రెడ్డి కుటుంబానికి భారీ నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.కర్నూలుకు చెందిన రాజవర్ధన్ రెడ్డి 2022 ఏప్రిల్ 20న హైదరాబాద్ నుంచి కర్నూలుకు ఫార్చ్యూనర్ కారులో వస్తుండగా మహబూబ్‌నగర్ జిల్లా ఉండవల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనపై మృతుడి భార్య పులకుర్తి సౌజన్య, తండ్రి విష్ణువర్ధన్ రెడ్డి ఉండవల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని తేల్చారు.దీంతో మృతుడి కుటుంబ సభ్యులు సీనియర్ న్యాయవాది ఎం.ఎల్. శ్రీనివాసరెడ్డి ద్వారా కర్నూలు జిల్లా కోర్టులో నష్టపరిహారం కోసం పిటిషన్ దాఖలు చేశారు. ప్రమాదానికి గురైన కారుకు లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బీమా ఉండటంతో, ఆ సంస్థ నుంచే పరిహారం చెల్లించాలని కోర్టును కోరారు.
కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, మృతుడి వయస్సు, ఆదాయం, విద్యార్హతలు, కుటుంబ పరిస్థితులను పరిశీలించిన ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీరాజ్యం కీలక తీర్పు వెలువరించారు. పిటిషనర్లకు రూ.2.2 కోట్ల పరిహారంతో పాటు 7.5 శాతం వడ్డీ కలిపి మొత్తం రూ.2.95 కోట్లు చెల్లించాలని ఇన్సూరెన్స్ కంపెనీకి ఆదేశించారు.ఇటీవలి కాలంలో ఇంత భారీ మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలని బీమా సంస్థకు కోర్టు ఆదేశించడం ఇదే మొదటిసారి కావచ్చని న్యాయవాదులు పేర్కొంటున్నారు. తీర్పు పట్ల మృతుడి కుటుంబ సభ్యులు తమ న్యాయవాది ఎం.ఎల్. శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు మాతృభాష ప్రశ్నార్థకంగా మారుతుంది.

## రచయిత కొప్పుల ప్రసాద్ ..



**నంద్యాల ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా పాణ్యం మండలం భూపనపాడు గ్రామానికి చెందిన కొప్పుల ప్రసాద్ తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేస్తున్నారు.వృత్తిరీత్యా తెలుగు ఉపన్యాసకుడైన వీరు, అక్షరాన్ని ఆయుధంగా మలచుకుని సామాన్యుల కోసం కలం పడుతున్నారు.శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి తెలుగు సాహిత్యంలో ఎం.ఏ పూర్తి చేసిన వీరు, నిరంతర సాహితీ కృషీవలుడు.ఇప్పటివరకు వీరు 'చిరుగాలి పలకరిస్తే', 'అక్షర నేత్రం', 'నా గుండె సవ్వడి' వంటి మొత్తం ఏడు వైవిధ్యభరితమైన గ్రంథాలను రచించారు.150కి పైగా సాహితీ సభల్లో పాల్గొన్న వీరు తమదైన కవితా శైలితో పాఠకుల మనసు గెలుచుకున్నారు.వీరి ప్రతిభకు గుర్తింపుగా 'కవి చక్ర', 'కవి రత్న', 'కవి మిత్ర' వంటి గౌరవ బిరుదులు వరించాయి.గిడుగు రామ్మూర్తి, బోయ భీమన్న, మరియు జాషువా వంటి మహనీయుల పేరు మీద రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందుకున్నారు.కర్నూలు ఉత్సవం-2025లో 'ఉత్తమ రచయిత' పురస్కారం పొందడం వీరి నిరంతర కృషికి నిదర్శనం.కేవలం రచయితగానే కాకుండా, 'గురుబ్రహ్మ నేషనల్ అవార్డు' గ్రహీతగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకున్నారు.మాతృభాష పట్ల పాలకుల నిర్లక్ష్యంపై వీరు ఆవేదన వ్యక్తం చేస్తూ, తెలుగు మాధుర్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిస్తున్నారు.అన్య భాషల పెత్తనం వల్ల తెలుగు భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ప్రసాద్ గారు అభిప్రాయపడ్డారు.ప్రస్తుత విద్యాసంస్థల్లో మాతృభాష పరిస్థితి 'దినదిన గండం'గా మారిందని వారు హెచ్చరిస్తున్నారు.
ఇంగ్లీష్ వ్యామోహం వల్ల నేటి తరం పిల్లలు తెలుగు సరిగా చదవలేకపోవడం, రాయలేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు కనీసం ఇళ్ళలోనైనా పిల్లలను తెలుగు మాట్లాడేలా, చదివేలా ప్రోత్సహించాలని సూచించారు.
పాఠశాలల్లో ఉపాధ్యాయులు మాతృభాషపై మమకారం కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని కోరారు.తెలుగు భాషాభివృద్ధి అనేది ఒక ఉద్యమంలా సాగాలని వీరు ఆకాంక్షిస్తున్నారు.రచయితలు, మేధావులు, భాషా ప్రేమికులు అందరూ కలిసికట్టుగా తెలుగు భాషా రక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.మన భాషను మనమే కాపాడుకోవాలనే నినాదంతో కొప్పుల ప్రసాద్ ముందుకు కదులుతున్నారు..

## నేరాలపై భయపడకుండా ఫిర్యాదు చేయాలి :సీఐ గౌతమి




**పాణ్యం. ప్రతినిధి, ఫిబ్రవరి,20, (ప్రజా రిపబ్లిక్ న్యూస్).**
మహిళలు నేరాలపై భయపడకుండా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిఐ గౌతమి సూచించారు.నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మరియు సైబర్ క్రైమ్ ఇన్‌చార్జి గౌతమి శుక్రవారం పాణ్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారుఆర్జి యమ్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినుల కోసం ఆన్‌లైన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫర్ ఉమెన్ పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మహిళల వ్యక్తిగత భద్రత,సైబర్ నేరాల నివారణ,డిజిటల్ జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ గౌతమి మాట్లాడుతూ.సోషల్ మీడియా వేదికల దుర్వినియోగం,ఫేక్ ప్రొఫైల్స్,ఫిషింగ్ లింకులు,ఆన్‌లైన్ మోసాలు,సైబర్ స్టాకింగ్ వంటి నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని,వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని,బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని సూచించారు.సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.అలాగే హైదరాబాద్ నీలిట్ డైరెక్టర్ డాక్టర్ కొర్ర లక్ష్మణ్ మాట్లాడుతూ,సెల్ఫ్ డిఫెన్స్ పద్ధతులు,సురక్షిత వాతావరణం సృష్టించడం,ఆన్‌లైన్ ప్రవర్తనలో జాగ్రత్తలు,సైబర్ హైజీన్ వంటి అంశాలపై ప్రదర్శనతో కూడిన వివరణ ఇచ్చారు.
ముఖ్యంగా విద్యార్థినులు తమ డిజిటల్ ఫుట్‌ప్రింట్‌పై అవగాహన కలిగి ఉండాలని,సోషల్ మీడియాలో ప్రైవసీ సెట్టింగ్స్ సరిచేసుకోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ అశోక్ కుమార్,డాక్టర్ రామిరెడ్డి,హెచ్.ఓ.డీ డాక్టర్ సుబ్బారెడ్డి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థినులు సందేహాలను నివృత్తి చేసుకుంటూ చురుకుగా పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో మహిళలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు రావాలని,సైబర్ నేరాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు.
ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని విద్యాసంస్థల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**మార్చి 16వ తేది నుండి ఏప్రిల్ 1వ తేది వరకు పరీక్షలు -పరీక్ష సమయం ఉ.9:30 గం.ల నుంచి మ.12:45 గం.ల వరకు**

**జిల్లాలో 130 పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ -జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**





**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 20 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
పదవ తరగతి పరీక్షలు నిర్వహణ పకడ్బందీగా నిర్వహించి ఎటువంటి ఇబ్బందులకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఈఓ జనార్ధన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ సూర్యమౌళి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందుకు జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 18,510 మంది, వొకేషనల్ విద్యార్థులు 6,268 మంది, ప్రైవేటు విద్యార్థులు 257 మంది మొత్తంగా 25,035 మంది విద్యార్థులు సజావుగా నిర్వహించడానికి 130 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటీ తహశీల్దార్లను కేటాయించాలని డీఆర్ఓ ఆదేశించారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదన్నారు. పరీక్షా నిర్వహణ సమయంలో ఎటువంటి ఇబ్బంది తలెత్తిన తక్షణమే సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా డిఈఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్:9515185150 ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.
పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను డిఆర్ఓ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో తగినంత లైటింగ్ కల్పించాలన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసిఉంచేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను తగిన భద్రతతో పోస్టల్ కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ శాఖ అధికారులను ఆదేశించారు.

## మహిళలు, బాలల రక్షణకు కర్నూలు పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

**సైబర్ నేరాలు, ట్రాఫిక్ భద్రతపై ప్రజలకు సూచనలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 20)**
మహిళలు, బాలల రక్షణతో పాటు సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ భద్రత మరియు పోలీస్ సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో విస్తృత స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో సీఐలు, ఎస్సైలు, జీఎంఎస్కేలు కలిసి పాఠశాలలు, పట్టణాలు, గ్రామాలను సందర్శించి వివిధ అవగాహన సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మహిళలపై నేరాల నివారణ, బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన, ఈవ్ టీజింగ్ నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు మరియు పోలీస్ సేవలపై వివరంగా సూచనలు ఇచ్చారు.అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన శక్తి యాప్, డయల్ 112, డయల్ 100, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ గురించి కూడా అవగాహన కల్పించారు.

# శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహా సంప్రోక్షణ..

## స్వామివారి సేవలో తరించిన మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబం..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని పులిచెర్ల మండల కేంద్రమైన మంగళంపేట గ్రామం లో వెలసిన శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహా సంప్రోక్షణ కార్యక్రమం గ్రామస్తుల ఐక్యతలో కనివిని ఎరుగని రీతిలో జరిగింది. ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని ఆలయ వేద పండితులు తెలిపారు. అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు నేటితో ముగిసాయి. ఈ నెల 17 నుండి నుండి ప్రారంభమైన మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శుక్రవారం ముగిసాయి. ఈ సందర్భంగా పలు వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగమ సలహాదారులు శ్రీనివాసచార్యులు, డిప్యూటీ ఈవో వి. ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఈఈ మల్లికార్జున ప్రసాద్, సూపరింటెండెంట్ నాగేంద్ర ప్రసాద్, ఆలయ ఇన్స్పెక్టర్ పి. రాహుల్, ఆలయ అర్చకులు, సిబ్బంది, విరివిగా భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 20వ తేదీ శుక్రవారం సాయంత్రం 06.00 గం.లకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం 08.00 గం.ల నుండి 09.00 గం.లకు, సాయంత్రం 06.00 గం.ల నుండి 08.00 గం.ల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. 21వ తేదీ శనివారం ఉదయం 08.00 గం.లకు ధ్వజారోహణం చేపడుతారు. అదేరోజు సాయంత్రం 06.00 గం.లకు స్వామి వారు పెద్ద శేష వాహనంపై విహరించనున్నారు.

**వాహన సేవల వివరాలు..**
ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం చిన్న శేష వాహనం, సాయంత్రం హంస వాహనం, 23వ తేదీ ఉదయం ముత్యపు పందిరి వాహనం, సాయంత్రం సింహ వాహనం, 24వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం హనుమంత వాహనం, 25వ తేదీ ఉదయం సర్వభూపాల వాహనం, సాయంత్రం 06.00 గం.లకు కల్యాణోత్సవం, రాత్రి 08.00 గం.లకు గరుడ సేవ, 26వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్ర ప్రభ వాహనం, 27వ తేదీ ఉదయం మోహినీ ఉత్సవం, సాయంత్రం గజ వాహనం, 28వ తేదీ ఉదయం 08.00 గం.లకు రథోత్సవం, సాయంత్రం అశ్వవాహనం, మార్చి 01వ తేదీన ఉదయం 11.00 గం.లకు చక్ర స్నానం, రాత్రి 07.00 గం.లకు ధ్వజావరోహణం, మార్చి 02వ తేదీ ఉదయం 09.00 గం.లకు పుష్పయాగ మహోత్సవం చేపడుతారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. అందులో భాగంగా, తాగునీరు, అన్నప్రసాదాలు, చలువ పందిళ్లు, విద్యుత్, పుష్ప అలంకరణలు, ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఇక పోతే శుక్రవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్వర్ణలతమ్మ దంపతులు వాళ్ల తనయుడు లోక్ సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి లు స్వామి వారి మహా సంప్రోక్షణ కార్యక్రమానికి మండల వైసీపీ నేతలు ఆహ్వానం మేరకు తరిలొచ్చారు. ఆలయం వద్దకు విచ్చేసిన వీరిని ఆలయ గౌరవ మర్యాదలతో పూర్ణ కుంభాలతో, కలిశాలతో శిరస్సుపై పుష్పాలను చేతబట్టి ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రదక్షిణానంతరం స్వామి వారి దర్శన భాగ్యాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. అధికారులు ఏర్పాటు చేసిన గూండా వెళ్లి స్వామివారిని దర్శించుకుని వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం స్వీకరించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేసి స్వామివారి ప్రతిమను, ఉత్తరియం, అమ్మవారి వస్త్రాన్ని కప్పి సన్మానించారు. స్వామివారి ఆశీస్సులు పొందుతూ, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్ర ఘోషణ మధ్య స్వామి వారి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు బాగా కురిసి రైతన్నలు పండించిన పంటలు చేతికొచ్చి అన్ని విధాలవాల రైతులను లాభాల బాటలో నడపాలని వేడుకున్నట్టు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.



# వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో వివిధ పంటలకు డ్రోన్ పరికరంతో పిచికారి..




**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 20 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- తంబళ్లపల్లె నియోజకవర్గం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని ఆలేటిపల్లి గ్రామానికి చెందిన రైతు బాయి గడ్డ శివరామిరెడ్డి వేరుశనగ పొలంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ ఆదేశాల మేరకు స్థానిక వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆయన సిబ్బంది శుక్రవారం పొలం వద్దకు విచ్చేసి డ్రోన్ పరికరం తో పిచికారి చేయించారు. వేరుశెనగకు తెగుళ్లు జింక్ లోపం ఉండడంతో గమనించిన వ్యవసాయ అధికారులు వారే డ్రోన్ రప్పించి పిచికారి చేయించారు. అలాగే కోసు పువ్వకు కూడా పిచికారి చేయించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట స్థానిక ఏవో చంద్రశేఖర్, ఇఫ్కో కంపెనీ ప్రతినిధి రెడ్డి బాబు, డ్రోన్ ఆపరేటర్ జ్యోతి, వ్యవసాయ సిబ్బంది ఆనంద్ తదితరులు ఉన్నారు..



# జన గణనపై రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..



**అన్నమయ్య బ్యూరో, ఫిబ్రవరి 20 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- అమరావతిలో శుక్రవారం జనగణన - 2027 పై నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగణన 2027 పై తీసుకోవాల్సిన చర్యలపై పలు అంశాలను వివిధ జిల్లాల కలెక్టర్లకు మరియు జనగణ అధికారులకు కేంద్ర ప్రభుత్వ అధికారులు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జనగణన 2027 కు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత జనాభా గణన కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద పాలనపరమైన గణాంక కసరత్తని దీన్ని రెండు దశలలో పూర్తి చేస్తారని ఈ మేరకు 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు (అ) గృహాల జాబితా, గృహ గణన చేపట్టడం జరుగుతుందని అలాగే (అఅ) జనాభా గణన (పీఈ)ను 2027 ఫిబ్రవరి 2027 (హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతోపాటు లదాఖ్, జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాలు సహా మంచు సమస్యగల ప్రాంతాల్లో 2026 సెప్టెంబరు) నుంచి చేపట్టనున్నామని ఆయన తెలిపారు. జాతీయ ప్రాధాన్యం గల ఈ భారీ కసరత్తులో దాదాపు 30 లక్షల మంది క్షేత్రస్థాయి కార్యకర్తలు పాలుపంచు కుంటారు. జనగణన సంబంధిత సమాచార సేకరణ కోసం మొబైల్ యాప్, పర్యవేక్షణ నిమిత్తం సెంట్రల్ పోర్టల్ వినియోగించడం వల్ల సమాచార నాణ్యత మెరుగ్గా ఉంటుందని సమాచార భాగస్వామ్యం కూడా ఎంతో మెరుగ్గా, వినియోగదారు హితంగా ఉంటుందని దీనివల్ల విధాన రూపకల్పనకు కావాల్సిన పారామితులపై అన్ని అంశాలూ ఒక క్లిక్‌తో అందుబాటులోకి వస్తాయని జనగణన ఒక సేవగా (సీఏఏఎస్) అన్ని మంత్రిత్వ శాఖలకు సమాచారం స్పష్టంగా, కంప్యూటర్ విశ్లేషణకు వీలుగా, కార్యాచరణకు అనువైన రూపంలో లభిస్తుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు..






# ఉత్తమ సేవలకు ప్రశంశాపత్రాలు పంపిణీ చేసిన డిఎస్పి శ్రీనివాసరావు.





ఓబులవారిపల్లి ఎస్ఐ పి. మహేష్ నాయుడు, చిట్వేలి ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది, అటవీశాఖ అధికారులతో

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 20 రిపబ్లిక్ న్యూస్.**
మహాశివరాత్రి సందర్భంగా ఓబులవారిపల్లె మండలం వై కోట గ్రామానికి 16 కిలోమీటర్ల దూరం గుండాల కోన లో అగస్త్య ముని లయకారుడు మహాశివునిని గుండాలలో ప్రతిష్టించడం జరిగినది ఈ నేపథ్యంలో ఏటా మహాశివరాత్రి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ, గత ఏడాది మహాశివరాత్రి పర్వదినాన జరిగిన విషాద సంఘటన వల్ల రద్దు చేయబడ్డ ఉత్సవం ఈ ఏడాది మహాశివరాత్రి జరుగుతుందో జరగదో అనె మిమాంశాలో భక్తులు ఉండగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, రేణిగుంట డిఎస్పి వై శ్రీనివాసరావు ఛాలెంజ్ గా తీసుకొని గుండాలకోనలో ఘనంగా ఉత్సవం నిర్వహించాలని ఫారెస్ట్ అధికారులు, నియోజకవర్గంలోని పోలీసు అధికారులు ఓబులవారిపల్లి మండలంలోని తాసిల్దార్ యామిని మండల అభివృద్ధి అధికారి విజయరావు వై కోట మెడికల్ ఆఫీసర్ నవీన్ కుమార్ ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు, ఓబులవారిపల్లి సచివాలయ సెక్రటరీ బాలసుబ్రమణ్యం చిట్వేలి సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ లతో సమీక్ష సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించుకుని అన్ని శాఖల అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అదికారులతో శివరాత్రి మహోత్సవాన్ని విజయవంతముగా నిర్వహించినందుకు శుక్రవారం కోడూరు పట్టణంలోని ఫారెస్ట్ భవనములో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండల పరిధిలోని వై కోట గ్రామ సమీపంలో ఉన్న గుండాలేశ్వర స్వామి మరియు చిట్వేలి,మండలం గుండాలకోన ప్రాంతాలలో మహా శివరాత్రి మహోత్సవాలను
తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోడూరు రూరల్ సీఐ శ్రీ డి. శ్రీనివాసులు,
విజయవంతముగా మహాశివరాత్రి రెండు మండలాల్లోనూ అధిక సంఖ్యలో భక్తులతో ఘనంగా పూజలు నిర్వహించడంతో శుక్రవారం రేణిగుంట డి.ఎస్.పి వై శ్రీనివాసరావు, సమీక్షా సమావేశంలో శివరాత్రి మహోత్సవాల నిర్వహణలో సహకరించిన పోలీస్, ఫారెస్ట్, రెవెన్యూ, మెడికల్, ఆర్టీసీ, ఏపీఎండీసీ శాఖల అధికారులు, సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలను డీఎస్పీ అభినందించారు. విశేష సేవలు అందించిన అధికారులు,సిబ్బందిని శాలువా తో సత్కరించిన అనంతరం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఇచ్చిన ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమం లో రైల్వే కోడూరు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి చంద్రశేఖర్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు, బాలపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్, ఓబుళవారి పల్లి ఎస్సై మహేష్ నాయుడు, చిట్వేల్ ఎస్సై వినోద్ కుమార్ కోడూరు టౌన్ ఎస్సై లక్ష్మి ప్రసాద్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# లక్ష్మినారాయణ మృతి పట్ల పలువురు సంతాపం

**గుత్తి ఫిబ్రవరి 20 పబ్లిక్ న్యూస్ )**
గుత్తి పట్టణంలోని నమాజ్ కట్టవద్ద నివసించే లక్ష్మీనారాయణగత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. వీరి మృతి పట్ల గుత్తి,సిపిఐపట్టణ సహాయ కార్యదర్శినజీర్, టీడీపీ, సీనియర్ నాయకులు,సుధాకర్,చెర్లోపల్లి మాజీ కౌన్సిలర్ వేణు మరియు,సాధనస్కూల్,ప్రిన్సిపల్,పిల్లేల్లి కృష్ణమరియు వారి మిత్ర బృందం వారికినివాళు లర్పించారు. వారి మృతి ప్రగాఢ సంతాపం, తెలియజేశారు



# త్వరలో అంబేద్కర్ భవన నిర్మాణం

## -- టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట శాలెం

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 20,(రిపబ్లిక్ న్యూస్):**
అంబేద్కర్ భవన నిర్మాణ కార్యక్రమంలో మా ప్రియతమ నాయకుడు ఎమ్మిగనూరు శాసనసభ్యులు మరియు డైనమిక్ లీడర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల ప్రకారం అంబేద్కర్ భవన నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతున్నది. గత 2014లో ఎమ్మిగనూరు శాసనసభ్యులుగా ఉన్న సమయంలో దళితులు అభివృద్ధి కొరకు దళితులకు క్షేమం కొరకు అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు 1ఎకరా 60 సెంట్లు స్థలం ప్రభుత్వంతో మాట్లాడి సాధించుకొని వచ్చారు
ఇప్పుడు ఈ స్థలంలో అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వంతో మాట్లాడి భవన నిర్మాణం కొరకు త్వరలోపునాది వేయబోతున్నాడు మా ప్రియతమ నాయకుడు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అందుకుగాను ఈ స్థలమునందు క్లీన్ చేపించి పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు , టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరికోట శాలెం. సహకార సంఘం డైరెక్టర్ ఆరెకంటి దేవదాసు, అంబేద్కర్ ,ముగిత్తి నరసయ్య, కనకవీడు ఆమోసు, కనకవిడు రాజు నరసింహులు. మాజీ కౌన్సిలర్. ఎం. సుందరాజు. నందవరం ప్రకాష్. హలహార్వి ప్రభుదాస్. మణి. మాజీ సర్పంచి దాసు. పార్లపల్లి రాజేష్. మరియు దళిత నాయకులు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగినది




# నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు

**గుత్తి ఫిబ్రవరి 20 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలం బసినేపల్లి గ్రామ సమీపంలోని నాటు సారా ఊటను ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, గుంతకల్ డిఎస్పి శ్రీనివాసులు ఉత్తర్వులు మేరకు గుత్తి ఇన్స్పెక్టర్ రామారావు ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో, ఎస్సై అమీర్ ఖాన్ మరియు సిబ్బందితో కలసి మాకు రాబడిన సమాచారం మేరకు బసినేపల్లి తాండ గ్రామ శివారులలో సారా ఊటలను వాటిని ధ్వంసం చేయడమైనది.



# ఉద్యోగుల వేతనాల పెంపు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

## ఎ.పీ. సమగ్ర శిక్ష,కేజీబీవీ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫోరం జేఏసి

**అనంతపురం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20,(రిపబ్లిక్ న్యూస్)** సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగుల వేతనాల పెంపు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఎ.పీ. సమగ్ర శిక్ష కేజీబీవీ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫోరం జేఏసి పేర్కొంది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష, కేజీబీవీ పరిధిలో పని చేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల ఎ.పీ. సమగ్ర శిక్ష , కేజీబీవీ ఉద్యోగుల ఫోరం జేఏసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

**పెండింగ్ బకాయిల చెల్లింపులను తక్షణమే పూర్తి చేయాలి**

ఈ సందర్భంగా డా. కె.విజయ్ ఉమ్మడి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అదనపు నిధులను సమర్థవంతంగా వినియోగించి, ఉద్యోగుల కనీస వేతనాలు, ఎమ్ టి ఎస్ అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపులను తక్షణమే పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ అంశాలలో కొనసాగుతున్న జాప్యం ఉద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారన్నారు.

**మినిమం టైం స్కేల్ జీవోను అమలు చేయాలి.**



మాట్లాడుతున్న డా. కె. విజయ్
ఉమ్మడి జిల్లా చైర్మన్ అనంతపురం

సమగ్ర శిక్ష , కేజీబీవీలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరికీ సమాన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం యొక్క రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని గౌరవ హైకోర్టు, సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొన్నాయన్నారు.ఇప్పటికే కేంద్ర నిధులతో నడుస్తున్న అనేక రాష్ట్రాలలో పంజాబ్, సిక్కిం, మణిపూర్ మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్ ,మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఉద్యోగ భద్రత కల్పిస్తున్నాయన్నారు. కావున మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇప్పటికే ఇచ్చినటువంటి మినిమం టైం స్కేల్ జీవోను అమలు చేయాలన్నారు.

**కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ డిమాండ్లు :**

విద్యాశాఖ మంత్రి 'యువగళం' లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జారీ చేసిన జి.ఓ. నెం. 24ను కెజిబివి ఉద్యోగులకు పూర్తిస్థాయిలో అమలు చేయాలి.హైకోర్టు సుప్రీంకోర్టు తీర్పులను గౌరవిస్తూ కెజిబివి ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన గుర్తించే చర్యలు చేపట్టాలి.వచ్చే డీఎస్సీలో ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని డా. కె.విజయ్ ఉమ్మడి జిల్లా చైర్మన్ డిమాండ్ చేశారు.

# ఉద్యోగ నియామకాల్లో భారీ అక్రమాలు

**తక్షణమే కౌన్సిలింగ్ ను రద్దు చేయాలి - రోస్టర్ సరి చేయని క్రమంలో ఆందోళనలు తీవ్రతరం**

**ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి**



**అనంతపురం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20,(రిపబ్లిక్ న్యూస్ ):** అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ నియామకాలలో కొందరు అధికారులు తీవ్రమైన అవినీతి చేస్తూ భారీ అక్రమాలకు పాల్పడుతున్నారని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిలింగ్ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ ఓ ఆర్ రోస్టర్ సరిచేయాలని, పాత ఉద్యోగుల ఆర్ఓఆర్ సరిచేయకుండానే నియామకాలు ఎలా చేపడతారని ప్రశ్నించారు. లోకల్ జోన్ నియమాలకు విరుద్ధంగా ఎలా నియమకాలు చేపడతారని, అక్రమ ఉద్యోగులపై చర్యలు చేపట్టాలని, అధికారులు నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకొని పారదర్శక నియామక ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పాపిరెడ్డిపల్లి పృథ్వి హెచ్చరించారు.ఏ

# కొలిమిగుండ్ల, అవుకు పోలీసు స్టేషన్ లు ఆకస్మిక తనిఖీ

**రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాలు మహిళల భద్రతపై గ్రామాలలో అవగాహన కల్పించండి**

**రాబోయే ఇంటర్, 10వ తరగతి పరీక్షలపై ప్రత్యక దృష్టి ఉంచంచండి**

**శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వహించండి**


**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 20, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని కొలిమిగుండ్ల, అవుకు పోలీసు స్టేషన్ లను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ లోని రిషప్షన్ రూమ్, స్టోర్ రూమ్, లాకప్ గదులు, రికార్డు రూమ్ మొదలగునవి పరిశీలించి పరిశుభ్రంగా ఉంచొకోవాలని ఆదేశించారు. పలు రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు వాటి దర్యాప్తు, పురోగతిపై ఆరాతీశారు. స్టేషన్ లో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికతో విని చట్టపరిదిలో వాటిని పరిష్కరించాలి. అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించి బాదితులకు న్యాయం చేసి ప్రజలలో పోలీసు ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలి. పోలీసు స్టేషన్ పరిదిలోని గ్రామాలలో ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకొనుట, ఎలాంటి అల్లర్లు, గొడవలు జరుగకుండా గ్రామ సభలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాలు మహిళల భద్రతపై అవగాహన కల్పించాలి. ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు వివరించాలి. శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న ఇంటర్ బోర్డు పరీక్షలు, పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్లు, వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది. సిబ్బందితో సమావేశమై వారు నిర్వహించే విధులు, వారికి నియమించబడిన గ్రామాల వివరాలు, అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# అంగరంగ వైభోగంగా వైకుంఠం మల్లికార్జున కుమారుడు వైకుంఠం ప్రీతమ్ సాయి వివాహం








**చిప్పగిరి, ఫిబ్రవరి ,20,( రిపబ్లిక్ న్యూస్)** గురువారం రాత్రి తిరుపతి జిల్లా నాయుడుపేట నందు వైకుంఠ మల్లికార్జున దంపతుల కుమారుడు వైకుంఠం ప్రీతమ్ సాయి వివాహం అంగరంగ వైభోగంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ఆలూరు ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి దంపతులు, చిప్పగిరి ఎంపీపీ జూటూరు మారయ్య దంపతులు, ఆలూరు దేవేంద్రప్ప కుటుంబం, పలువురు నాయకులు, కార్యకర్తలు, నూతన దంపతులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో చిప్పగిరి జనసేన మండల అధ్యక్షుడు కే చిరంజీవి, జహీర్, గౌతమ్, చందు, రవి, లక్ష్మీకాంత్, శివ, నాయకులు కార్యకర్తలు బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శకునాల గ్రామంలో మూడు దేవాలయాల ద్వారమండపాల నిర్మాణం ఘనంగా ప్రారంభం







**ఓర్వకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్ మండలం శకునాల గ్రామంలోఈరోజు ఉదయం శకునాల గ్రామంలో కొత్త బిల్డింగ్ లో బీసీ కాలనీలో శివాలయం వెంకటేశ్వర స్వామి దేవాలయము ఆంజనేయ స్వామి దేవాలయము మూడు దేవాలయాల ద్వార మందిరాలు నిలబెట్టినాము గ్రైనేట్ రాయితో నిర్మాణం జరుగుతున్నది దేవాలయం అధ్యక్షులు యోగా గురువు వస్తే పల్లి పుల్లయ్య విజయలక్ష్మి దంపతులు నిర్మాణం చేస్తూ గ్రామ ప్రజలు అందరూ వచ్చి టెంకాయలు సమర్పించి కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి లేని కొత్త బిల్డింగులో గుల్ల నిర్మాణాలు చేయడం గ్రామ ప్రజలు చాలా ఆనందపడ్డారు యోగ గురువు వస్తే పల్లిపుల్లయ్య విజయలక్ష్మి వారి కుటుంబానికి గ్రామ ప్రజలు వారి కుటుంబం చల్లగా ఉండాలని ప్రజలు అందరూ ఆశీర్వదించారు

# అవుకు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**అవుకు ఫిబ్రవరి 20 రిపబ్లిక్ (న్యూస్)** జిల్లా ఎస్పీ సునీల్ షియోరన్ అవుకు పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ నిర్వహించారు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ తనిఖీ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను సవివరంగా పరిశీలించిన ఎస్పీ పెండింగ్ కేసుల పురోగతిపై ఎస్సై అశోక్ తో ఆరాధిశారు పోలీస్ సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలు, స్టేషన్ డైరీ కేసు ఫైళ్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు రికార్డుల నిర్వహణలో పారదర్శకత సమయపాలన బాధ్యతాయుత వైఖరి ఉండాలని ఎస్సై అశోక్ తో పాటు పోలీస్ సిబ్బందికి ఎస్పీ సూచించారు అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను కూడా ఎస్పీ స్వయంగా పరిశీలించి శుభ్రత భద్రతా ఏర్పాట్లు ప్రజలకు అందించే సేవల ప్రమాణాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో గౌరవంగా ప్రవర్తించి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ అకస్మిక తనిఖీతో సిబ్బంది అప్రమత్తమై విధుల్లో మరింత చురుగ్గా క్రమశిక్షణ పాటించాలని జిల్లా ఎస్పీ సునీల్ షియోరన్ స్పష్టం చేశారు

# ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీ అమలు చేయాలి

**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ -బాధిత కుటుంబాలకు పరిహారం, ఉపాధి, ఇంటి స్థలం త్వరితగతిన మంజూరు చేయాలి పెండింగ్ కేసులపై సమీక్ష**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 20)** ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు పరిహారం, ఉపాధి, ఇంటి స్థలం మరియు అర్హత కలిగిన ఇతర ప్రయోజనాలను త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అలాంటి ఘటనలు జరిగితే చట్టం ప్రకారం వెంటనే కేసులు నమోదు చేసి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి నెల సివిల్ రైట్ డే నిర్వహణను ఖచ్చితంగా చేపట్టాలని కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీవోలకు సూచించారు. 2013 నుంచి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి. రాధిక గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలపై తీసుకున్న చర్యలను వివరించారు.

పారిశుధ్య కార్మికులకు భద్రతా పరికరాలు అందించాలి

జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం అనంతరం సఫాయి కర్మచారుల సమావేశం జరిగింది. పారిశుధ్య కార్మికులకు గ్లోవ్స్, ఇతర భద్రతా పరికరాలను తక్షణం అందించాలని జాయింట్ కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో హౌసింగ్ పీడీ చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ ఆదర్శ ప్రాయుడు

**-అదనపు కలెక్టర్ నగేష్**

**బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహరాజ్**

**---నర్సాపూర్ ఏం ఎల్. ఏ సునీత లక్ష్మారెడ్డి**






**మెదక్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 20(రిపబ్లిక్ న్యూస్ )**
శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో సేవలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, స్థానిక ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడి వారి ఔన్నత్యానికి పునాదులు వేశారని సేవాలాల్ మహారాజులు కొనియాడారు. శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజని, ఆయన చూపించిన ఆధ్యాత్మిక మార్గంలో నడవాలన్నారు. ఈ ర్యాలీలు అదనపు కలెక్టర్ నగేష్ నిర్వాహకులతో నుత్యం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు , నాయకులు పాల్గొన్నారు.

# ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్ లు




**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 20 ( రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో జరిగినటువంటి ఎన్నికల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి స్వాతంత్రులు పోటీ చేయగా బిఆర్ఎస్ ముగ్గురు గెలుపొందగా 16 కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా ఒక స్వతంత్ర అభ్యర్థి గెలుపొంది కాంగ్రెస్ పార్టీ గూటికి చేరాడు

# గోరంట్ల పెళ్లి సందడి ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 20, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజున,గోరంట్ల వారి పెళ్లి సందడి ఘనంగా నిర్వహించడం జరిగింది, పెళ్ళికొడుకు పెళ్ళికూతురు వారి తల్లిదండ్రులు సంతోషపడ్డారు ముఖ్య అతిథులుగా వచ్చేసినవారు సి బెలగల్ బిజెపి మండల అధ్యక్షులు అంజి, ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు, రఘువీర్, లోకేష్, మోహన్, వెంకటేష్ ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు ఫ్రెండ్స్ అభిమానులు పాల్గొన్నారు



## మెదక్ లోఘనంగా ప్రారంభమైన

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడోత్సవాలు.





మెదక్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 20(రిపబ్లిక్ న్యూస్ ) రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలను నేడు మెదక్ జిల్లా కేంద్రంలోని అవుట్డోర్ స్టేడియం నందు ప్రారంభించుకోవడం జరిగింది. రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి విచ్చేసిన సుమారు 700 మంది క్రీడాకారులు క్రీడోత్సవాలలో పాల్గొనడం జరిగింది. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి మెదక్ జిల్లా శ్రీ రమేష్ గంగాల కార్యక్రమానికి సభాదుక్షత వహించారు. క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు శ్రీ యం. నగేష్ గారు అడిషనల్ కలెక్టర్ మెదక్ జిల్లా గారు విచ్చేసి క్రీడోత్సవాలను ప్రారంభించడం జరిగింది. మరియు శ్రీ మహేందర్ గారు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మెదక్ జిల్లా గారు, శ్రీమతి విజయ గారు జిల్లా విద్యాధికారిని మెదక్ జిల్లా, శ్రీ రాజిరెడ్డి గారు జిల్లా సైన్స్ అధికారి మెదక్ జిల్లా, సాఫ్టాల్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి శ్రీ శోభన్ బాబు గారు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ నాగరాజు గారు,శ్రీ శ్రీనివాసరావు గారు,శ్రీ మాధవ రెడ్డి గారు,శ్రీ మధు సుధన్ గారు,శ్రీ శ్రీకాంత్ గారు, శ్రీ మధు గారు, శ్రీ శ్యాంసుందర్ గారు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## నా వార్డు ప్రజలే నాకు శ్రీరామరక్ష.

**6వ వార్డు కౌన్సిలర్ రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్.**




**అందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 20 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాసేవకేఅంకితంగా తన యొక్క 6వ వార్డు ప్రజల కోసం ఎంతగానో రుణపడి ఉన్నానని 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నాపై నమ్మకంతో నన్ను నమ్మి ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ వార్డును అందరికంటే అభివృద్ధిలో ముందుకు తీసుకపోవడంలో కీలక పాత్రధారునిగా పోషింస్తు అన్ని రంగాల్లో వెనకడుగు వేయకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వార్డులో చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు కచ్చితంగా నిలబడతా కలబడుతాపోరాడుతా సమస్యను పరిష్కరించేంతవరకు మీ ముందు నేను ఉంటానని మాట ఇస్తున్న మీ రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై బిజెపి దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ జిల్లా వై.మధు సూధన్ రెడ్డి




**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 20,(రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిలా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై శుక్రవారం సాయంత్రం బిజెపి నాయకులు, కార్యకర్తలు గుంపుగా వచ్చి దాడి చేయడం హేయమైన చర్య అంటూ అనంతపురం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వై.మధు సూధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై బిజెపి నాయకులు చొచ్చుకుని వెళ్లి కోడి గుడ్లతో దాడిచేయడం, పార్టీ కార్యాలయం ఎక్కి ఫ్లెక్సీలు చింపివేయడం, అలాగే అక్కడ రక్షణగా నిలబడిన పోలీసులను సైతం నెట్టివేస్తూ వారు పాల్పడిన దాడి పై తీవ్రంగా ఖండించారు. జిల్లాలో ఇలాంటి హింసాత్మక చర్యలు రాజకీయ విలువల పతనానికి దారి తీస్తాయని, ఈ సంఘటనలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారికి అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న కౌన్సిలర్ పట్లోల్ల రేఖా ప్రవీణ్



**అందోల్ప్రతినిధి ఫిబ్రవరి 20( రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న 10వ వార్డు కౌన్సిలర్ పట్లోల్ల రేఖ ప్రవీణ్ నూతన గృహప్రవేశంలో పాల్గొని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రోజా దర్గా 536 ఉర్సు మహోత్సవం ను సందర్శించిన వైయస్సార్ పార్టీ నగర అధ్యక్షుడు అహ్మాద్ అలీ ఖాన్



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 20,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజునరోజదర్గ 536 ఉర్సు మహోసవం ను సందర్శించిన కర్నూల్ నగర అధ్యక్షులుఅహమ్మద్ అలీ ఖాన్ కి ప్రత్యేక ఆహ్వానం అందడం వల్ల శుక్రవారం రోజున, రోజా దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి కులమతాలకు అతీతంగా అందరి కోసం ప్రజలందరూ బాగుండాలి అనిప్రార్థించిన వైయస్సార్ పార్టీ నగర అధ్యక్షుడు అహ్మాద్ అలీ ఖాన్ ఇలాంటి లీడర్ ప్రజలకు కావాలి ప్రతి ఒక్క వ్యక్తి కోరుకుంటున్నారు ప్రజల మేలు కోరుకునే వ్యక్తి అహ్మాద్ అలీ ఖాన్ అన్న బాగుండాలని అందరి దేవుళ్ళు ఎల్లప్పుడూ కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**వైసిపి తీరుకు నిరసనగా కూటమి కార్యక్రమాలు**

**అమరావతి,ఫిబ్రవరి 20,(రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ ఎన్డీఏ కూటమి పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. శాసనమండలిలో వైసీపీ సభ్యులు.. వేంకటేశ్వర స్వామి ఫొటోలతో చేసిన మహాపచారంపై ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా కూటమి పక్షాల నేతలు, మంత్రులు, పార్టీ అధ్యక్షులతో శుక్రవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం ఏపీలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు, సంప్రోక్షణ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాల్లో కూటమి పక్షాల నేతలు ప్రెస్‌మీట్‌లు నిర్వహించి, దేవుడికి జరిగిన అపచారాన్ని ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. కలిసివచ్చే, బావ సారూప్యత ఉన్న వివిధ మఠాధిపతులు, స్వామిజీలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్ణయించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు వెంటనే సమాచారం పంపాలని అన్ని పార్టీల నాయకులకు ఆదేశాలు జారీ అయ్యాయి. శనివారం కావడంతో ఆలయాల వద్ద ప్రక్షాళన చేయాలని కొందరు కూటమి నేతలు కోరారు. ఇలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని కూటమి సభ్యులు సూచించారు. అలాగే వైసీపీ విషయంపై భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయాలని చర్చించాయి. జూమ్ కాన్ఫరెన్స్‌లో వీటిపై నిర్ణయం తీసుకున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్సీలకు నోటీసులు

**అమరావతి,ఫిబ్రవరి 20,(రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఫిరాయింపు ఎమ్మెల్సీలకు ఏపీ మండలి నుంచి నోటీసులు జారీ అయ్యాయి. ఫిరాయింపు ఎమ్మెల్సీలకు మండలి ఛైర్మన్ మోషేన్ రాజు నోటీసులు జారీ చేశారు. రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 25, 26న విచారణకు హాజరవ్వాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. ప్రలోభాలకు లోనై ఫిరాయించారనే వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు నేపథ్యంలో విచారణకు రావాలని మండలి ఛైర్మన్ నోటీసులు జారీ చేశారు. బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, పద్మ శ్రీ, సునీతలకు నోటీసులు జారీ అయ్యాయి. వీరంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు, కానీ రాజీనామాలు చేసి టీడీపీలో చేరారు. దీనిపై మండలి ఛైర్మన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేయగా, వారికి తాజాగా నోటీసులు జారీ చేశారు.




# గన్నవరం విమానాశ్రయంలో జగన్ తో సినీ నటుడు బ్రహ్మానందం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం కలిశారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో ఈ అరుదైన కలయిక చోటు చేసుకుంది. బెంగళూరుకు వెళ్లేందుకు జగన్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ఒక పని మీద గన్నవరం చేరుకున్న బ్రహ్మానందం ఎయిర్ పోర్టులోనే ఉన్నారు. ఇద్దరూ ఒకరికొకరు తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు. బ్రహ్మానందం యోగక్షేమాలు, ఆరోగ్యం గురించి జగన్ అడిగి తెలుసుకున్నారు. వీరి కలయికకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# మానస వారణాసి అదృష్టం

వెండితెరపై హీరోయిన్ గా కనిపించాలంటే అందం ఒక్కటే వుంటే సరిపోదు .. అదృష్టం కూడా ఉండాలి. ఎందుకంటే ఎంతటి గ్లామర్ ఉన్నప్పటికీ .. టాలెంట్ ఉన్నప్పటికీ .. స్టార్ డమ్ దక్కడం అంత తేలికగా జరగదు. చాలామంది హీరోయిన్స్ తమ సినిమా హిట్ అయితే చాలు, తమ మార్కెట్ .. పారితోషికం పెరిగిపోతుందని అనుకుంటారు. కానీ సినిమా హిట్ అయినా ఒక్కోసారి ఆ క్రెడిట్ ఎవరి ఎకౌంటులోకో వెళ్లిపోతూ ఉంటుంది. అందుకే అంటారు అదృష్టం కూడా ఉండాలని. హీరోయిన్స్ ఒకప్పటి మాదిరిగా తెరపై ఎక్కువ కాలం పాటు రాజ్యం చేసే పరిస్థితి లేదు. అందువలన ప్రతి సినిమా వాళ్లకి చాలా విలువైనదిగానే కనిపిస్తూ ఉంటుంది. హిట్ అయిన సినిమాతో మరింత పాప్యులర్ కావాలనే కోరుకుంటూ ఉంటారు. అయితే ఒక్కోసారి మొదటి ప్రయత్నం నిరాశపరిచినా, రెండో ప్రయత్నంతో దశ తిరిగిపోతూ ఉంటుంది. అలాంటి అందాల నాయికల జాబితాలో తాజాగా మానస వారణాసి పేరు కూడా చేరిపోయింది.మానస వారణాసి తెలంగాణ అమ్మాయి. అనేక అందాల పోటీలలో బహుమతులు గెలుచుకున్న నాజూకు నాయిక. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తరువాత అంతా ఈ బ్యూటీని గురించే మాట్లాడుకుంటున్నారు. పొన్నాగి పూలతో పోతబోసినట్టు .. తామర రేకులతో రాశి పోసినట్టుగా కనిపించే ఈ సుందరి పేరు ఇప్పుడు యూత్ జపించే మధురమైన మంత్రమైపోయింది. ప్రస్తుతం టాలీవుడ్ లో గట్టిపోటీలేదు. ఇలాంటి సమయంలో ఎంట్రీ ఇవ్వడం ఈ భామకి కలిసొచ్చే విషయం. యంగ్ హీరోలంతా తమ ప్రాజెక్టుల కోసం ఇప్పుడు ఈ బ్యూటీని రికమెండ్ చేస్తున్నట్టుగా టాక్. సౌందర్యానికి సరైన అర్థంలా కనిపించే మానస వారణాసి, ముమ్ముందు మరెన్ని మహిమలు చేస్తుందో చూడాలి.





# చెన్నై నగరాన్ని చాలా మిస్ అవుతున్నాను: ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను పుట్టి పెరిగిన చెన్నై నగరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌కు రాకముందు తన బాల్యం అక్కడే గడిచిందని, అప్పుడప్పుడు ఆ నగరాన్ని చాలా మిస్ అవుతుంటానని తెలిపారు.ఇటీవల హిట్టయిన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందంతో ప్రభాస్ ముచ్చటించారు. ఈ సినిమాలో సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించారు. సినిమా కథలో ఎక్కువ భాగం చెన్నై నేపథ్యంలో సాగుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్.. "మీరు చెన్నై నుంచి ఇక్కడికి వచ్చారని విన్నాను. చెన్నై గురించి మీకేం గుర్తుంది?" అని ప్రభాస్‌ను అడిగారు.దీనికి ప్రభాస్ బదులిస్తూ, "నేను పుట్టింది అక్కడే. చెన్నైలోని డాన్ బాస్కో స్కూల్‌లో చదువుకున్నాను. హైదరాబాద్ వచ్చాక తమిళం దాదాపు మర్చిపోయాను. కానీ, రాజు మాస్టర్, ప్రభు మాస్టర్ వంటి వారితో పాటు తెలుగు పరిశ్రమలో పనిచేసే చాలా మంది టెక్నీషియన్లు తమిళులే. వారితో మాట్లాడుతూ ఉండటం వల్ల నా తమిళం మళ్లీ మెరుగైంది. ఇప్పటికీ చెన్నై వెళ్లినప్పుడు డాన్ బాస్కో స్కూల్ ను చూస్తుంటాను. ఆ నగరం నాకెంతో ఇష్టం" అని తన జ్ఞాపకాలను పంచుకున్నారు.

'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాను యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై అజయ్ కుమార్ రాజు నిర్మించగా, యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న ఒక జంట కథ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది.

# 'కాక్ టెయిల్ 2'లో రష్మిక పాత్రపై వైరల్ న్యూస్



వరుస విజయాలతో దూసుకుపోతున్న రష్మిక మందన్న, ఇప్పుడు మరో ప్రయోగాత్మక పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా భావిస్తున్న 'కాక్‌టెయిల్ 2'లో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ చిత్రంలో కృతి సనన్, రష్మిక మందన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు.

బాలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో వీరిద్దరూ స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇదొక విభిన్నమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని, రష్మిక-కృతి పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ జనవరి 31వ తేదీతో పూర్తయింది. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె నటించిన సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో షాహిద్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తారని దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని చెప్పారు. విభిన్న పాత్రలతో తన మల్టీటాలెంట్‌ను నిరూపించుకుంటున్న రష్మికకు, ఈ 'కాక్‌టెయిల్ 2' బాలీవుడ్‌లో మరో పెద్ద బ్రేక్ ఇస్తుందేమో చూడాలి.

# శ్రీ విజయ వారాహి చిత్రం ప్రారంభం



ఆర్యా హీరోగా పోలూ రు కృష్ణ దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్ రూపొందుతోంది. శ్రీ విజయ వారాహి మూవీస్ బ్యానర్ పై మురుకుంట్ల అరవింద్, విజయ భారతి నిర్మిస్తున్న ఈ కొత్త చిత్రం గురువారం పూజా కార్యక్రమాలతో ఘనం గా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి దశరథ్ క్లాప్ కొట్టారు. నిర్మాత విజయ భారతి కెమెరా స్విచాన్ చేయగా, నిర్మాతలు టీంకు స్క్రిప్ట్ అందజేశారు. మూవీ యూనిట్ అందరూ వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రంలో దశరథ్, వాసుకి, ఆడుకలం నరేన్, సమ్మిట గాంధీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మార్చి మొదటి వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మూవీ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత మురుకుంట్ల అరవింద్ మాట్లాడుతూ "మా అబ్బాయి ఆర్యా మొదటి సినిమాకి కృష్ణ చెప్పిన కథ బావుంటుందని అనిపించింది. చాలా అద్భుతమైన కథ ఇది.

# విరోధం పెట్టుకొని బతకలేవు...

## పట్టుదల వదిలేయ్... టాక్సిక్ టీజర్ విడుదల

'టాక్సిక్' అనే చిత్రంలో రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాకు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తుండగా కెవిఎన్ ప్రొడక్షన్‌లో నిర్మిస్తున్నారు. యశ్ పక్కన ఐదు హీరోయిన్లు నటిస్తున్నారు. గంగా పాత్రలో నయనా తారా, నదియా పాత్రలో కియారా అద్వానీ, ఎలిజెబెత్‌గా హ్యూమా ఖురేషీ, రెబెకాగా తారా సుతారియా, మెలిసాగా రుక్మిణి వసంత్, రాయ్ పాత్రలో యశ్ నటిస్తున్నారు. టాక్సిక్ అనే సినిమా' ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ఉప శీర్షికను యాడ్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. 'ఈ సారి యుద్ధం వేరు... వాళ్ల కుతాంత్రాలు వేరు... అందరితో విరోధం పెట్టుకొని బతకలేవు, పట్టుదల వదిలేయ్' అనే డైలాగ్ మోస్ట్ వైలెంట్‌గా అనిపించింది. మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



ప్రజా రిపబ్లిక్



# దుష్ట పరిపాలన మళ్లీ రాకూడదు

**చంద్రబాబు అరెస్టు సమయంలో పోలీసుల తీరు దుష్టపాలన కు నిదర్శనం**


**నంద్యాల లో జరిగిన ఘటనను అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి ఫరూక్**

**చంద్రబాబును తీసుకెళ్లడానికి పాత సినిమాల్లో చూపించే వ్యాన్ ను తెచ్చారు**

**స్కిల్ డెవలప్మెంట్ కేసులో పవిత్రంగా బయటకు వచ్చిన చంద్రబాబు నిజాయితీకి నిలువుటద్దం**

**న్యాయ శాఖలో ఖాళీల భర్తీ, భవనాలు, మౌలిక సదుపాయాల కోసం చర్యలు**

**కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తీర్మానం చేసి హైకోర్టుకు పంపాం ..మంత్రి ఫరూక్ వెల్లడి**



**అమరావతి, ఫిబ్రవరి20( రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయం మొత్తం దుష్ట పరిపాలన చేశారని, అలాంటి పరిపాలన మళ్లీ రాకూడదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ కర్నూలు లో హైకోర్టు బెంచి ఏర్పాటు, న్యాయశాఖలో ఖాళీల భర్తీ, కోర్టు భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు అప్పటి ప్రభుత్వం లో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించిన తీరును మంత్రి ఫరూక్ వివరించారు. రాత్రి నుంచి ఉదయం తెల్లవారే దాకా పోలీసులు చంద్రబాబు బస చేసిన వాహనంపై శబ్దం చేస్తూ దారుణంగా వ్యవహరించారన్నారు. బీసీ జనార్ధన్ రెడ్డి, అఖిల ప్రియ, గౌరు చరిత,గౌరు వెంకటరెడ్డి, జయ నాగేశ్వర్ రెడ్డి తో పాటు అక్కడ ఉన్న ముఖ్య నాయకులు అందరిని తీసుకెళ్లి ఇతర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లకు తరలించారని అన్నారు. అందర్నీ అరెస్ట్ చేశారని, సీనియర్ నని నన్ను ఒక్కడిని వదిలేశారని తనదైన శైలిలో మంత్రి ఫరూక్ చెప్పడంతో సభలోని సభ్యులు నవ్వులు చిందించారు.

## పాత సినిమాల్లో చూపించే వ్యాన్ ను తెచ్చారు

తెల్లవారాక కూడా చంద్రబాబు ఉన్న వాహనంపై శబ్దం చేస్తుంటే.. తెల్లారింది.. ఆయన లేస్తాడు.. ఇంకా ఎందుకు కొడుతున్నారని చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఆనాటి పోలీసులు వ్యవహరించిన తీరును మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఎస్పీ రఘువీరా రెడ్డి తన దగ్గరకు వచ్చి సార్.. మీరు సీనియర్.. మీ ఆరోగ్యం బాగుందా అని అడగడం.. ఇందుకు నా ఆరోగ్యం బాగుంది మహానుభావా.. నాకేమైంది బాగున్నాను అని తాను చెప్పానన్నారు. చంద్రబాబును తీసుకువెళ్లడానికి సినిమాల్లో చూపించే పాత వ్యాన్ ఒకదానిని తీసుకొచ్చారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసుకు సంబంధించి చంద్రబాబును జిల్లా కేంద్రమైన నంద్యాలలో స్థానికంగా మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టమని చెప్పినప్పటికీ, దుర్మార్గంగా, కావాలనే, రాజమండ్రి కి తీసుకెళ్లడం జరిగిందని మంత్రి ఫరూక్ అప్పట్లో జరిగిన విషయాన్ని వెల్లడించారు. ఆ సమయంలో తాను ఒక్కడినే చంద్రబాబు దగ్గర ఉన్న సమయంలో, అదే సమయానికి కాల్వ శ్రీనివాసులు వచ్చారన్నారు. సార్ వెంట నన్ను వెళ్ళమంటావా.. అని అడుగుతున్న సమయంలో మా ఇద్దరి(ఫరూక్, కాల్వ శ్రీనివాసులు) కళ్ళల్లో నీళ్లు వచ్చాయని అన్నారు. రాత్రంతా మీరు ఉన్నారు.. సార్ వెంట నేను వెళ్తాను అంటూ కాల్వ శ్రీనివాసులు వెళ్లారని.. సభలో ఉన్న కాల్వ శ్రీనివాసులు వైపు చూస్తూ మంత్రి ఫరూక్ ఆనాటి దుష్ట పాలన తీరును సభలో వెల్లడించారు. హెలికాప్టర్ ను తెప్పించాలని చెప్పినా.. కావాలనే సీన్ చేసేందుకు గత ప్రభుత్వంలో దుష్టపాలన సాగిందని అన్నారు. అలాంటి పరిపాలన మళ్లీ రాకూడదన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు పవిత్రంగా బయటకు వచ్చారని, నిజాయితీకి నిదర్శనమని మంత్రి ఫరూక్ సభ్యుల చప్పట్ల మధ్య పేర్కొన్నారు.

## హైకోర్టు బెంచ్, ఖాళీల భర్తీ, కోర్టు భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు క్యాబినెట్, అసెంబ్లీలో తీర్మానించి హైకోర్టు దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశ్నోత్తరాల్లో సమాధానం ఇచ్చారు. గత ఆర్థిక సంవత్సరంలో న్యాయ శాఖకు కేటాయించిన బడ్జెట్ లో 99.9 శాతం నిధులు మొత్తం ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో అదనంగా రూ. 130 కోట్లు కేటాయించమన్నారు. 2014 లో రాష్ట్రం విడిపోయాక కర్నూలు ను రాజధానిగా చేయాలని, రాయలసీమ ప్రాంతానికి చెందిన నాయకులంతా అడిగిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అయితే అందరికీ సౌలభ్యంగా ఉండేందుకు అమరావతిని రాజధానిగా ఏర్పాటుచేసి, కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. న్యాయ రాజధాని పేరుతో గత ప్రభుత్వం రాయలసీమ ప్రజలను మభ్యపెట్టిందని మంత్రి ఫరూక్ విమర్శించారు. 2026–2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ లో రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కు రూ. 1352.49 కోట్లు కేటాయించగా, ఇందులో రూ. 180.5 కోట్లు మౌలిక సదుపాయాలకు, అడ్వకేట్ జనరల్ కార్యాలయానికి రూ. 22.54 కోట్లు, ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీకి రూ. 48.65 కోట్లు, ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి రూ. 8.37 కోట్లు కేటాయించడం జరిగిందని.. బడ్జెట్ ను ఆమోదించాలని సభాముఖంగా కోరుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. న్యాయశాఖలో అభివృద్ధి పనులకు సంబంధించి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి అన్ని చర్యలను హైకోర్టు ఆదేశానుసారం ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తామని మంత్రి ఫరూక్ ప్రశ్నోత్తరాల సమయంలో వివరించారు.

---

# ఇష్టారాజ్యంగా ...

# త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్




**హైవేలో ఒంటి చేత్తో వాహనదారులు ప్రయాణం**

**మొబైల్ డ్రైవింగ్ కు చెక్ పెట్టేదేవరు**

**ట్రాఫిక్ పోలీసులు ఉద్యోగ విధుల్లో ఉన్నారా**

**హెల్మెట్ లేకుండా ప్రయాణం ...మనల్ని ఎవరు ఆపేది**

**ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు వర్తించవా**



ద్విచక్ర వాహనదారులు ఇష్ట రాజ్యాంగ త్రిబుల్ రైడింగ్ మించి డ్రైవింగ్ చేస్తున్నారు. వాహనాలలో ఇద్దరుకు మించి డ్రైవింగ్ చేయడం నేరం అని తెలిసినా కూడా దాదాపు ఒకే ద్విచక్ర వాహనంలో ఇద్దరు పిల్లలతో కలిసి ముగ్గురు పెద్దవారు ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనాన్ని
ప్రజా "రిపబ్లిక్" కెమెరా "క్లిక్" మనిపించింది

**రిపబ్లిక్ స్పెషల్ ఫోకస్, ఫిబ్రవరి 20, అనంతపురం**

### నలుగురు ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని ప్రయాణం

అనంతపురం రూరల్ మండల పరిధిలోని టీవీ టవర్ వద్ద ఒకే ద్విచక్ర వాహనంలో ఐదుగురు ప్రయాణించడం ఇబ్బందికరం, ప్రమాదకరమే... అని తెలిసి కూడా వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హెల్మెట్ లేకుండా.. ప్రాణాలను లెక్కచేయకుండా వాహనదారుడు
ఆయనతో కలిసి నలుగురు ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన అవసరం ఏముందో అర్థం కానే పరిస్థితి ఏర్పడింది. ముగ్గురు ప్రయాణమే ఇబ్బందికరమే అవుతుంది మరి అలాంటిది ఐదుగురు ప్రయాణం అంటే భారమే.. అయితే టీవీ టవర్ సమీపంలో మలుపు కూడళ్లలో వాహనదారులు ప్రయాణించేటప్పుడు ఎక్కువగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో....

### నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయారు

టీవీ టవర్ మలుపు కూడళ్ల వద్ద ద్విచక్ర వాహనదారులు మలుపు తిరిగే క్రమంలో నిర్లక్ష్యం కారణంగా అనేకమంది
ప్రాణాలు కోల్పోయారు. ప్రాణాలు కోల్పోవడానికి ముఖ్య కారణం అధిక స్పీడుతో ప్రయాణం చేయడం ఒక ఎత్తు అయితే సైడ్ మిర్రర్ లేకుండా.. నిర్లక్ష్యంగా రోడ్డు దాటే క్రమంలో ఎంతోమంది చనిపోయిన సందర్భాలు ఉన్నాయి.
అయినప్పటికీ ఆ దారిలో వెళ్లే వాహనదారులు సైతం నిర్లక్ష్యంగా తమ వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించని కారణంగా మృత్యువాత పడి. కుటుంబానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. వాహనదారులు చేసే పొరపాట్ల వల్ల ఆ కుటుంబ తల్లులకు తీవ్ర కడుపుకోత మిగిలిస్తున్నారు.

### ద్విచక్ర వాహనదారులు వికృతి చేష్టలు

టీవీ టవర్ సమీపాన హైవేలో ద్విచక్ర వాహనదారులు ఒంటి చేత్తో ప్రయాణం చేస్తూ తోటి ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హైవే కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఇది తెలిసి కూడా వాహనదారులు వాటినేవి పట్టించుకోకుండా ఇలా నిర్లక్ష్యం వ్యవహరించడం ఎంతవరకు సమంజసం.
తోటి ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరించడం సబబేనా. ప్రమాదాలు జరగకముందే జాగ్రత్తలు పాటించాలి అయితే వీటన్నిటిని పట్టించుకోకుండా ఇలా ఒట్టి చేత్తో ప్రయాణం చేస్తూ ద్విచక్ర వాహనదారులు వికృతి చేష్టలకు పాల్పడుతున్నారు. వీరు చేసే వికృత చేష్టలకు తోటి ప్రయాణికులు ప్రమాదాలకు గురి అవకాశం ఉంది.

### వాహనదారులకు హెల్మెట్ "రక్షణ కవచం"

వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణాలు కొనసాగించాలి. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం నేరం. ఇది తెలిసి కూడా వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇంతవరకు సమంజసం. వాహనదారులకు హెల్మెట్ "రక్షణ కవచం" అని తెలిసి కూడా ఎందుకింత నిర్లక్ష్యం. నిండు ప్రాణం ఖరీదు వెలకట్టలేనిది. అని తెలిసి కూడా వాహన చోదకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రయాణాలలో ఇబ్బందులకు గురవుతూ... తోటి ప్రయాణికులను ప్రమాదాల్లోకి నెట్టేస్తున్నారు. ఈ ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలలో "చీకటి రోజులు" మిగిలే ఉన్నాయి. స్వాంతన లేక విగత జీవులుగా ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి.

### మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమే



వాహనదారులు ప్రయాణించేటప్పుడు మొబైల్ డ్రైవింగ్ చేయడం నేరమే అని తెలిసి కూడా మొబైల్ లో మాట్లాడుతూ హైవేలో ప్రయాణం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాట్లాడవలసిందే కానీ ఒకచోట రోడ్డు ప్రక్కన వాహనాన్ని ఆపి మాట్లాడడం సరైన పద్ధతే.. అలా కాకుండా
మొబైల్ వ్యాపకంలో పడి మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమే. తోటి ప్రయాణికులకు ఇబ్బందికరమే. కానీ మొబైల్ మోజులో పడి వాహనదారులు ఇష్టానుసారంగా హైవేలలో తమ వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఎంతోమంది వాహనదారులు మృతి చెందిన సంఘటనలు ఎన్నో తెలిసినవే.. రోజు ఏదో ఒకచోట మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. వీటిలో మృతిచెందిన వారందరో ఉన్నారు. తెలిసి నిర్లక్ష్యమేనా..

### ట్రాఫిక్ పోలీసులు మాత్రం చోద్యం

వాహన ప్రయాణదారులు నియమ నిబంధనలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ కూడా ట్రాఫిక్ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.
అసలు పోలీసులు విధి నిర్వహణలో ఉన్నాట్లా.. లేనట్లా అర్థం కాని పరిస్థితి నగరంలో చోటుచేసుకుంది. హెల్మెట్ లేకుండా ప్రయాణం... మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ ప్రయాణం...



త్రిబుల్ రైడింగ్ మించి ప్రయాణం... ద్విచక్ర వాహనదారులను నిర్లక్ష్యం... మనల్ని ఎవరు ఆపేది అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఇలా వాహనదారులు ప్రయాణాలు చేస్తున్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారు ఎందుకో మరి.. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తూ ఉన్న పోలీసులపై ట్రాఫిక్ డిఎస్పి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి.

### ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే మార్పు

జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ వాడకంపై నగరంలోని టవర్ క్లాక్ వద్ద కార్యక్రమాలను నిర్వహించిన సంగతి తెలిసిందే. బుల్లితెరలు నటులతో విస్తృత ప్రచారం చేశారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా బుల్లితెర నటులు ఫ్లకార్డులను పట్టుకొని ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. చిన్న నిర్లక్ష్యం ప్రమాదాలకు గురి చేస్తుందని, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయంటూ ప్రచారం చేశారు. అయినా ప్రజలలో మార్పు రాకపోవడం వీటన్నిటిని చూస్తుంటే,.. రోడ్డు భద్రత అంటే చట్టాలతోనే భయం అనే అంశం కాకుండా... ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే మార్పు మొదలవుతుంది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com